క్లుప్తంగా

నూతన అధ్యక్షుడిగా జంగారెడ్డి



వివేకానంద యువజన సంఘం నూతన అధ్యక్షుడు జంగారెడ్డి

కందుకూరు: మండల పరిధిలోని దెబ్బడగూడలో వివేకానంద యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా కొంతం జంగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు కళ్లెం సుధాకర్‌రెడ్డి శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేసేలా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిట్టా రాజేందర్‌రెడ్డి, వివేకానంద సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బందికి సరుకులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లో స్వాతంత్య్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ విముక్తి కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను కొనియాడారు. అనంతరం మహిళా పొదుపు సంఘాల చేత ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీలను సందర్శించారు. ఈ సందర్భంగా శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ పి.సరస్వతి, ఏఎంసీ జాన్ కృపాకర్, డీఈఈ వెంకన్న, ఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పదవీ కాలం పొడిగింపుపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు

కందుకూరు: సహకార సంఘాల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించినందుకు సంఘం తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కందుకూరు శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. అదనంగా పెరిగిన కాలంలో రైతులకు మరింత సేవలు అందించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అందరూ సహకరించాలని కోరారు. వారి వెంట డైరెక్టర్లు పొట్టి ఆనంద్, నర్ల నరసింహా, గౌర వెంకటేష్, సాధ పాండురంగారెడ్డి, గానుగపేట అంజమ్మ, కొర్వి యశోద, నాయకులు ఎలుక మేఘనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు ప్రశంసా పత్రం



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న కానిస్టేబుల్ పాండురంగారెడ్డి

కందుకూరు: కందుకూరు పీఎస్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ జి.పాండురంగారెడ్డి ప్రశంసాపత్రం అందుకున్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలులో విశిష్ట ప్రతిభ కనబర్చినందుకుగాను ఆయనకు శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గం సభ్యులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీనూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పన్నాల తులసిరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పాలమూరి రాజు, ఉపాధ్యక్షుడిగా పగిళ్ల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా కొత్త రాజేష్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కొత్తకాపు పరమానందరెడ్డి, కోశాధికారిగా బేకరి మురళీధర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సామంతుల శేఖర్, జెండాల శ్రీనివాస్, పొన్నాల వెంకటేష్, పిట్టల శ్రీనివాస్, జి.మదన్‌మోహన్‌గౌడ్, సలహాదారులుగా మాడుగుల అరవింద్‌శర్మ, కేతారపు సంజీవరెడ్డి, మైలవరం కేశవచారిలు ఎన్నికయ్యారు.

హామీలకు మోసపోవద్దు

శంకర్‌పల్లి: ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చే హామీలకు ప్రజలు మోసపోవద్దంటూ శుక్రవారం ఇక్ఫాయ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం లా స్కూల్ విద్యార్థులు ఇరుకుంటతండాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఓటు హక్కుకు ఉన్న విలువను తెలియజెప్పే నాటకాన్ని ప్రదర్శించారు.



మీర్‌పేట్: లెనిన్‌నగర్‌లో జాతీయ జెండా ఎగరేస్తున్న సీపీఐ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి



పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలో..



హర్ష పాఠశాలలో జెండావిష్కరిస్తున్న మాజీ సైనికుడు



పహాడీషరీఫ్: బీఆర్ఎస్ నేత మక్తూం పటేల్



మహేశ్వరం: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సైదులు



మీర్‌పేట్: క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి



మహేశ్వరం: తుక్కుగూడ డీసీపీ కార్యాలయంలో

మేరా భారత్ మహాన్

మహేశ్వరం నియోజకవర్గంలో శుక్రవారం స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల ఆఫీసులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాలను ఎగురువేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, జాతీయ సమగ్రత, సమానత్వానికి కృషి చేయాలని కోరారు. భారత దేశాన్ని ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు అన్నిరంగాల వారు విశేషంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

– సాక్షి, బృందం మహేశ్వరం



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న చిన్నారులు



మహేశ్వరం: పీఏసీఎస్ కార్యాలయం వద్ద..



మహేశ్వరం: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న



బడంగ్‌పేట్: బాలాపూర్ పాఠశాలలో జెండా ఎగురవేస్తున్న మాజీ మేయర్ చిగురింత పారిజాత



బడంగ్‌పేట్: శేషాద్రి కాలనీలో జెండా ఆవిష్కరణ



బడంగ్‌పేట్: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద



బడంగ్‌పేట్: బాలాపూర్‌లో బీజేపీ నేత శంకర్‌రెడ్డి తదితరులు



కందుకూరు: ఆర్డీఓ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ తదితరులు



కందుకూరు: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ తదితరులు



కందుకూరు: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ తదితరులు



కందుకూరు: పీఏసీఎస్ కార్యాలయం ఎదుట జెండావిష్కరణలో చైర్మన్ తదితరులు



కందుకూరు: నేదునూరులో జెండా వందనం చేస్తున్న గ్రామస్తులు



తుక్కుగూడ: జాతీయ జెండాను ఏగురవేస్తున్న ఆటో యూనియన్ నాయకులు



తుక్కుగూడ: బీసీ బాలుర వసతిగృహం వద్ద జెండా వేడుకలు



సాదత్‌నగర్‌లో స్వాతంత్య్ర సమర యోధుల వేషధారణలో రోజరీ గ్రామర్ స్కూల్ విద్యార్థులు



మీర్‌పేట్: సిర్లాహిల్స్ వద్ద జెండావిష్కరణ



బడంగ్‌పేట్: ఎంవీఎస్ఆర్ కాలేజీలో..

దాతల చేయూత

- పులిమామిడి ఉన్నత పాఠశాలలో వసతుల కల్పన
- స్టేజీ, షెడ్‌ను ప్రారంభించిన నాయకులు



స్కూల్‌లో నిర్మించిన స్టేజీ, షెడ్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జంగారెడ్డి తదితరులు

కందుకూరు: పులిమామిడి ఉన్నత పాఠశాలకులో అభివృద్ధి పనులకు ఆర్థిక సాయం చేందుకు, అవసరమైన వస్తువులు అందజేసేందుకు పలువురు దాతలు ముందుకొచ్చారు. మాజీ సర్పంచ్ అనేగొని దేవిపాండుగౌడ్ తన అత్త పార్వతమ్మ జ్ఞాపకార్థం షెడ్ నిర్మించగా, ఇదే గ్రామానికి చెందిన పాపగళ్ల రవీందర్ సొంత నిధులతో స్టేజీ నిర్మాణం చేపట్టారు. ఎన్ఆర్ఐల సహకారంతో ఆర్ఓఆర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఆ ప్లాంట్ నిర్వహణకు గాను పదేళ్లకు గాను రూ.లక్ష నగదు తన భర్త సురేందర్‌రెడ్డి జ్ఞాపకార్థం అందించడానికి కొత్తపల్లి గీతారెడ్డి ముందుకొచ్చారు. కొత్తపల్లి యమునారెడ్డి నాలుగు బీరువాలు అందించారు. బుక్క పాండురంగారెడ్డి మైక్ సెట్, సౌండ్ సిస్టం అందిస్తానని హామీ ఇచ్చారు. కాగా శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డితో పాటు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి ఆ నిర్మాణాలను ప్రారంభించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను పులిమామిడిలో ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని జంగారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

చిన్నారులకు నెబులైజర్ల అందజేత

మీర్‌పేట: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మీర్‌పేట కార్పొరేషన్ 45వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అక్కి మాధవి ఆధ్వర్యంలో పలు కాలనీలలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆమె డివిజన్‌లోని చిన్నారులకు నెబ్యులైజర్ పరికరాలను అందజేశారు. దగ్గు, శ్వాస సమస్యల ఉపశమనం కోసం చిన్న పిల్లలకు ఈ పరికరం ఉపయోగపడుతుందని, తనవంతు బాధ్యతగా అందజేసినట్లు తెలిపారు.



కాలనీలోని చిన్నారులకు నెబ్యులైజర్ పరికరాలు అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ మాధవి

విద్యార్థులకు షూస్ అందజేత

షాద్‌నగర్ రూరల్: మండల పరిధిలోని ఎలికట్ట ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కమిటీ రాష్ట్ర నాయకులు బుద్ధ నర్సింహ్మ, ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

షాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులను దాతలు ప్రోత్సహించాలని ఓల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కమిషన్ జాతీయ అధ్యక్షులు జాకీర్‌షరీఫ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన పోతుగల్ విద్యార్థి వరుణ్‌తేజ్‌కు రూ.5 వేలు, హైతాబాద్ విద్యార్థి సమతకు రూ.10 వేలు, అక్షితకు రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పామెన నర్సింహులు, రవీందర్‌నాయ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- చేవెళ్లలో తాత్కాలిక మున్సిపల్ కార్యాలయం ప్రారంభం

చేవెళ్ల: మున్సిపల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్లలో ఏర్పాటు చేసిన తాత్కాలిక మున్సిపల్ కార్యాలయాన్ని కమిషనర్ వెంకటేశంతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం అన్ని శాఖల వారీగా అధికారులు, సిబ్బంది ఉండేందుకు ఇది సరిపోతుందని చెప్పారు. కొత్త భవనం మంజూరయ్యే వరకూ దీన్ని వినియోగించుకోవాలని సూచించారు. చేవెళ్లను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సహాయ సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, నాయకులు డి.వెంకట్‌రెడ్డి, ఎం.క్రిష్టారెడ్డి, ఆగిరెడ్డి, రాములు, మోహన్‌రెడ్డి, మల్లేశ్, రమేశ్, గోపాల్‌రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్, మానిక్యరెడ్డి, రవి, వెంకటేశ్, నరేందర్, తదితరులు ఉన్నారు.



మున్సిపల్ తాత్కాలిక కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్